WWW.EPAPER.MAHAADAILY.COM
Follow: @ANNTELUGU
ANN తెలుగు
మహా పత్రిక
ఖమ్మం
15-02-2025
భద్రాద్రి కొత్తగూడెం



# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత

03

## వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి

- భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలి
- వ్యాపారవేత్త ఆలోచనా ధోరణి మహిళలు అలవర్చుకోవాలి
- వ్యాపార నైపుణ్య శిక్షణా శిబిరాన్ని సంపూర్ణంగా వినియోగించుకోవాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మహా:** ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపారవేత్తలు, సెర్ఫ్ సిబ్బందికి చిన్నతరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధిపై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.

# రోడ్డు రక్తసిక్తం – హమాలీల ప్రాణాలు బలి

- ముదిగొండ మండలం లక్ష్మీపురం వద్ద ఘోర ప్రమాదం
- కుటుంబీకుల రోదనలు – ఆసుపత్రి ఆవరణ గుండెల్ని గింగిరాలు గిరికిపడేలా చేసింది
- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి విచారం – ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ



02

# ప్రజలతో మమేకం...

## సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న సీఆర్పీఎఫ్



05



# గిరి బిడ్డల భవిష్యత్తుకై

04

## కెరీర్ గైడెన్స్ కు శ్రీకారం

గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న గిరి బిడ్డల ఉన్నతికై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్ తనదైన శైలిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యా ప్రమాణాలపై ఇప్పటికే పుస్తకాల రూపకల్పన, టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మాతృభాషపై పట్టు కోసం రకరకాల సమాలోచనలు జరిపి సత్ఫలితాలను సాధించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ గిరిజన విద్యా సంస్థల్లో మరో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వైఫల్యం చెందుతున్నారని భావించిన పిఓ వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన ఇచ్చే కార్యక్రమానికి పూనుకున్నారు. టెన్త్,ఇంటర్, డిగ్రీ తర్వాత ఏ ఏ కోర్సులు చదవవచ్చు, వాటి వల్ల ప్రయోజనం ఏమిటి, ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలపై సమాచారం తో కూడిన ఫ్లెక్సీలను గిరిజన విద్యా సంస్థల్లో పెట్టి గిరి బిడ్డలకు కెరీర్ గైడెన్స్ పై పూర్తి సమాచారం అందించే ప్రయత్నానికి పిఓ నడుం బిగించారు. భద్రాచలం పట్టణంలోని ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తాము ప్రభుత్వ కొలువులు ఎలా సాధించామో ఈ సందర్భంగా వారి అనుభవాలను బాల బాలికలకు ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో వారు ఏ ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారి మాటల్లో అధికారులకు తెలియజేశారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ ఉద్యోగం చేస్తానని తెలుపగా ఐఏఎస్ ఐపీఎస్ ఉద్యోగం సాధించడానికి ఎటువంటి సాధన చేయాలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ విపులంగా విద్యార్థినులకు వివరించారు.

# రోడ్డు రక్తసిక్తం
# హమాలీల ప్రాణాలు బలి

## డీసీఎం టైర్లు ఊడి బోల్తా – కూలీలపై మృత్యువు పంజా



**ముదిగొండ, మహా:** సూర్యోదయం సాక్షిగా కుటుంబాలకు తుది వీడ్కోలు పలికించిన రోడ్డు ప్రమాదం. ఓ పూట గడవని జీవితం కోసం అర్ధరాత్రి కష్టపడే హమాలీలపై మృత్యువు కత్తి వాల్చింది. జీవితాన్ని మోసుకుంటూ జీవన పోరాటం సాగిస్తున్న వారికి ఊహించని మరణం ఎదురైంది. ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం లక్ష్మీపురం వద్ద గ్రానైట్ రాళ్లను తరలిస్తోన్న డీసీఎం ముందటి టైర్లు ఊడిపోవడంతో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘోర ప్రమాదంలో 18 మంది హమాలీలలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. క్షతగాత్రులను వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.





**అనుభవాలను మోసిన అడుగులు – ఊహించని మృత్యువు**

రోజువారీ కూలీలు శ్రమతో జీవనం సాగించేందుకు పనికి వెళ్లి, తిరిగి కుటుంబ సభ్యుల వద్దకు చేరుకోవాల్సిన ఆప్తులు ఇక రాని లోకాలకు వెళ్లిపోయారు. మృతులుగా గుర్తించిన వీరన్న (35), హుస్సేన్ (28) కుటుంబాలకు ఆందోళనకరమైన సమాచారం అందించడంతో తల్లిదండ్రులు, భార్యలు, పిల్లలు బోరున విలపించారు. వారి కన్నీటితో ఆసుపత్రి ఆవరణ హృదయ విదారకంగా మారింది.

**ప్రమాదానికి అసలు కారణం ఏమిటి?**

ప్రమాదానికి సంబంధించి ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం, డీసీఎం అతివేగంతో ప్రయాణిస్తుండగా, ముందటి టైర్లు ఊడిపోవడంతో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. మెయింటెనెన్స్ లోపమా? డ్రైవర్ నిర్లక్ష్యమా? అనేది పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. ప్రమాదంలో క్షతగాత్రుల రక్తపు మరకలతో రోడ్డు కప్పిపుచ్చుకుపోయింది.

**విషాదసంతృప్తితో ఆసుపత్రి – కన్నీటి ఘోషలతో హాల్స్ దద్దరిల్లిన దృశ్యాలు**

మృతదేహాలను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగానే అక్కడ పరిస్థితి మరింత విషాదభరితంగా మారింది. బాధిత కుటుంబ సభ్యుల కన్నీటి గాథ చూసిన వారంతా కంటతడిపెట్టారు. "ఎలా బతకాలి.. పిల్లలు ఎవరిని నమ్మాలి?" అంటూ భార్యలు విలపించగా, తల్లిదండ్రులు సంతానం చనిపోయిన భాధను తట్టుకోలేక విలవిలలాడారు.

**ప్రభుత్వ స్పందన – మంత్రి పొంగులేటి హామీ**

ప్రమాదంపై రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారిని ఆదుకునే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**రోడ్డు భద్రత పై తిరిగి చర్చ – మరిన్ని చర్యలు అవసరం**

ఈ ప్రమాదం మరోసారి రోడ్డు భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు లేవనెత్తింది. వాహన నిర్వహణ లోపాలు, డ్రైవర్ల నిర్లక్ష్యం, వాహనాల పరిశీలన లేకపోవడం వంటి అంశాలు మరింత ప్రమాదకరంగా మారుతున్నాయి. ప్రతి సంవత్సరం వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నా, సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**దర్యాప్తు అనంతరం చర్యలు – బాధ్యులపై కఠిన చర్యలు తప్పవా?**

ప్రమాదానికి కారణమైనవారి నిర్లక్ష్యం ఎవరైనా, వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కూలీ హమాలీలకు ప్రాణ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మరింత కఠినమైన రోడ్డు భద్రతా నియమాలు అమలు చేయాలని కోరుతున్నారు. బాధిత కుటుంబాలకు తగిన పరిహారం అందించి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.



# అశ్వారావుపేట కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష ఎన్నిక ఏకగ్రీవం

## నూతన అధ్యక్షుడిగా ఆరేపల్లి వెంకటేష్ గౌడ్

**అశ్వారావుపేట, మహా:** అశ్వారావుపేట మండల కేంద్రంలో జరిగిన కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్ష ఎన్నికలో సభ్యులందరూ ఏకగ్రీవంగా తమ నాయకులను ఎన్నుకున్నారు. ఎలక్షన్ ఆఫీసర్ కె. రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్) అధ్యక్షుడిగా, మోర్ల దుర్గారావు గౌడ్ కార్యదర్శిగా, ఆరేపల్లి రామగౌడ్ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆరేపల్లి గోవింద్ మాట్లాడుతూ, తనకు ఈ అవకాశాన్ని కల్పించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, పెద్దల సహకారంతో కల్లుగీత వృత్తిదారుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. అలాగే, ప్రభుత్వం అందించే పథకాలను తమ సంఘం పరిధిలో అమలు చేయడానికి సహాయపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ పెద్దలు మాట్లాడుతూ, తాటి చెట్ల సంఖ్య తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం తాటి చెట్లు పెంచేందుకు స్థలం కేటాయించాలని, 50 సంవత్సరాలు పైబడ్డ కల్లుగీత వృత్తిదారులకు పెన్షన్ అమలు చేయాలని కోరారు. అదనంగా, చెట్లపై నుంచి పడిపోయే ప్రమాదాల్లో గాయపడ్డవారికి హాస్పిటల్ ఖర్చులు, సహజ మరణాలకు బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట పట్టణ గౌడ పెద్దలు ఆరేపల్లి సాంబశివరావు, నాయుడు శ్రీను, ఆరేపల్లి సత్యనారాయణ, ఆరేపల్లి కొండయ్య, బుర్ర నాగరాజు, పి. మురళి, బి. అంజయ్య, బి. వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# డీసీఎం బోల్తా ఘటన పై

## మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి



**ముదిగొండ, మహా:** ముదిగొండ జాతీయ రహదారి పై గ్రానైట్ లోడ్ తో వస్తున్న డీసీఎం బోల్తా పడిన ఘటన పై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రమాదంలో ఖమ్మం కార్పొరేషన్ ఒకటవ డివిజన్ కైకొండాయిగూడెంకు చెందిన ఇద్దరు మృతి చెందగా విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను ఆదేశించారు.




## సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు

## సమాజానికి మార్గదర్శకం – మాజీ ఎంపీ నామ

**ఖమ్మ, మహా:** బంజారా గిరిజన సమాజానికి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా సేవాలాల్ ను స్మరించుకుంటూ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు, సామాజిక సమానత్వానికి చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు. బంజారా తెగల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం ఆయన పాటు పడటం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బంజారా సమాజం ఐక్యంగా ఉంటూ, విద్యా, ఉపాధి రంగాల్లో మరింత పురోగమించాలని నామ ఆకాంక్షించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని నామ తెలిపారు. సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని తండాల్లోని మూఢనమ్మకాలను, సామాజిక అన్యాయాలను ఎదిరించి, నిరక్షరాస్యతను తగ్గించేందుకు, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఉద్యమంలా కృషి చేశారు. సేవే తన లక్ష్యంగా, సత్యం, సమానత్వం తన ఆయుధాలుగా నమ్మి, కేవలం మాటల్లో కాకుండా ప్రతి కార్యాన్ని ఆచరణలో పెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని నామ వెల్లడించారు.

## ముక్రం జాహి మస్జీద్ నూతన కమిటీ నియామకం



**మధిర, మహా:** మధిర పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ముక్రం జాహి మస్జీద్ నందు తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఆదేశాల మేరకు నూతన కమిటీని ఏర్పాటు చేయటం జరిగింది ఎండి.అస్మతుల్లా ప్రెసిడెంట్ షేక్. జహంగీర్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ సాదిక్ అలీ సెక్రటరీ ఎండి.ఖాజా జాయింట్ సెక్రెటరీ సయ్యద్ ఆరీఫ్ ట్రెజరర్ కమిటీ సభ్యులుగా సయ్యద్ రబ్బానీ హుస్సేన్ షేక్ గౌసుద్దీన్ షేక్ ఇస్మాయిల్ ఏసి మెకానిక్ షేక్ షారుక్ ఖాన్ ఎండి సుభాని ఎండి రఫీ ఉల్లా వీరిని కమిటీగా ఏర్పాటు చేయడం జరిగింది . ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎండి.అస్మతుల్లా మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా అక్రమంగా ముతవల్లి అధికారం తీసుకొని మస్జీద్ ని ఆక్రమించుకొని మోసపూరితంగా స్థలాలను కాజేయాలని చూసిన ఎండి అమానుద్దీన్ అనే అతనిని ముతవల్లి బాధ్యతల నుంచి తొలగించి మసీదును మళ్ళీ మధిర ప్రజలకు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర బోర్డు వారికి మరియు పట్టణ ముస్లిం ప్రజల ఇబ్బందులను తెలుసుకొని అందుకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలియజేశారు..

# ఆర్థిక స్వతంత్రతతోనే మహిళా సాధికారత



**ఖమ్మం, మహా:** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రెండు రోజుల పాటు జిల్లాలోని 5 నియోజకవర్గాల గ్రామీణ మహిళా వ్యాపార వేత్తలు, సెర్ప్ సిబ్బందికి చిన్న తరహా వ్యాపారాల నైపుణ్యాభివృద్ధి పై స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటి రోజు మధిర, సత్తుపల్లి అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించి నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక బలం, ఆర్థిక స్వతంత్రత ఉంటేనే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు బాగుపడతాయని, పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలకు కూడా ఎదిగేందుకు నమ్మకం ముందు తరాలకు వస్తుందని అన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, ప్రారంభంలో మనకు వంద రకాల సందేహాలు, భయాలు ఉంటాయని వీటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. వ్యాపారాలు ఒకే రోజు విజయవంతం కావని, వ్యాపారాలు నడపడంలో నేర్పు, ప్రణాళిక ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఏ వస్తువు అధికంగా వ్యాపారం అవుతుంది, ప్రస్తుతం ఉన్న మార్కెట్ పరిధిలో వ్యాపారాన్ని ఎలా పెంచుకోవాలి, మన లాభం మార్జిన్ ఎంత ఉంటుంది వంటివి ఆలోచించి అడుగు వేయాల్సి ఉంటుందని అన్నారు. మన పరిసర ప్రాంతాలలో కస్టమర్ల ఆలోచనా సరళిని పరిశీలించి మన వ్యాపారాలు ఉండాలని అన్నారు. ఏ వస్తువుల విక్రయం వల్ల మనకు అధిక లాభం, వ్యాపారం అవుతుందో గమనించి జాగ్రత్తగా చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే ఆలోచన ఉండవద్దని అన్నారు. చిన్న వ్యాపారాలు ప్రారంభించి





గొప్ప స్థాయికి ఎదిగిన అనేక ఉదాహరణలు మన ముందు ఉన్నాయని అన్నారు. జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప దేశాలలో మన భారతదేశం ఒకటని, ఇందులో మతాలు, కులాలకు అతీతంగా మహిళలు కొంతమేర వెనుకబడి ఉన్నారని, సమాజంలో 50 శాతం ఉన్న జానాభా వర్క్ ఫోర్స్ లో రాణించకపోతే దేశ అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. మహిళలు సరైన అవకాశాలు లేక వెనకబడి ఉన్నారని, వారికి అవకాశాలు వస్తే అద్భుతంగా రాణించే క్షమత వారికి ఉందని అన్నారు. ఒక మహిళ అభివృద్ధి చెందితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందినట్లు అవుతుందని, ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీ ధైర్యానికి, మీకు, మేము అండగా ఉంటూ, మీకు కావల్సిన సహకారం అందిస్తామని అన్నారు. అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్ప్రెన్యూర్స్ ఆఫ్ ఇండియా (ఏ.ఎల్.ఈ.ఏ.పి) స్కిల్ డెవలప్మెంట్ చైర్ పర్సన్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలకు ఉన్న అవకాశాల గురించి తెలుసుకొని పైకి ఎదగాలని అన్నారు. తల్లిగా పిల్లలను ఎలా జాగ్రత్తగా పెంచుతారో, అదే రీతిలో మన వ్యాపారాలను కూడా బాధ్యతాయుతంగా నిర్వర్తించి దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలకు దోహదపడాలని అన్నారు. మహిళలకు పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన సంపూర్ణ సహకారాలు అందిస్తామని అన్నారు.

**అనంతరం గ్రామీణ వ్యాపారవేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు**

ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, ఏ.ఎల్.ఈ.ఏ.పి. విజయవాడ రీజినల్ మేనేజర్ సునీత, ఐ.ఓ.ఎల్. ట్రైనర్ శివ నారాయణ, సి.హెచ్. రవీందర్, హైదరాబాద్ సేర్ప్ ప్రాజెక్టు మేనేజర్ శ్రావణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణ సమర్థవంతంగా చేపట్టాలి

- ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులు నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, మహా:** సమర్థవంతంగా విధుల నిర్వహణ చేస్తూ, నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఆరు రెవిన్యూ విభాగ పర్యవేక్షకుల కోసం ఏర్పాటు చేసిన నూతన ఛాంబర్ లను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ కలెక్టరేట్ కు ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వస్తారని, వారి పట్ల చిత్తశుద్ధితో పని చేస్తూ సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని అన్నారు. నిర్దిష్టమైన సేవలను ప్రజలకు సకాలంలో అందించాలని, అధికారులు బాధ్యతాయుతంగా, జవాబు దారితనంతో పని చేయాలని అన్నారు. ఒక దరఖాస్తు పరిష్కారం మన చేతిలో లేని పక్షంలో ఆ సమస్యకు ఎలా పరిష్కారం దొరుకుతుందో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అన్నారు. ఉద్యోగస్తులకు జిల్లా కలెక్టరేట్ లో అవసరమైన వసతులు ఒక్కొక్కటిగా కల్పించడం జరుగుతుందని అన్నారు. డిప్యూటీ కలెక్టర్, కలెక్టరేట్ స్టాఫ్ లోని 6 విభాగాల కోసం ఏర్పాటు చేసిన నూతన చాంబర్ లను సద్వినియోగం చేసుకుంటూ ఫైల్స్‌క్లీన్‌గా సెట్ అప్‌చేసుకోవాలనిఅన్నారు. ఉద్యోగులు ఒత్తిడి లేకుండా విధులను నిర్వహించాలని, అనవసరంగా ఒత్తిడికి గురవుతే మన పని తీరుపై ప్రభావం పడుతుందని, ఒత్తిడి లేకుండా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. ఎన్. అరుణ, వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేంద్రియానాం నయనం ప్రధానం

- సృష్టిలో కంటి చూపుతోనే సర్వం
- శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి
- శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**ఖమ్మం సిటి, మహా:** "సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అని, కంటి చూపు లేకపోతే ఈ సృష్టి శూన్యమని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అభిప్రాయపడ్డారు. అలాంటి చూపును పదిలంగా కాపాడుకోవాలని కోరారు. శ్రీ బాలాజీ ఫౌండేషన్ సారధ్యంలో, వాసన్ ఐ కేర్ సౌజన్యంతో శుక్రవారం ఖమ్మంలోని శ్రీ బాలాజీ కార్పొరేట్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య పరీక్షల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ వయసు మీరుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం సర్వసాధారణమన్నారు. 40 ఏళ్ళ వయసు దాటిన తర్వాత ఏడాదికి ఒకసారి కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని పేర్కొన్నారు. అలాగే చూపు మందగించకుండా ఉండటానికి "ఎ" విటమిన్ కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 4 వందల పైచిలుకు మంది కంటి పరీక్షలు చేయించుకోగా



వారికి, బీపీ, షుగర్ వంటి టెస్టులు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ఆఫీసు, మార్కెటింగ్ సిబ్బందితో పాటు వాసన్ ఐ కేర్ సిబ్బంది అఫ్సర్, వెంకటేష్, గోపి చందు, తేజస్విని పాల్గొన్నారు.

# గిరి బిడ్డల భవిష్యత్తుకై

- కెరీర్ గైడెన్స్ కు శ్రీకారం
- రంగంలోకి పీవో రాహుల్
- విద్యా సంస్థల్లో మాస్టర్ ప్లాన్
- విద్య,ఉద్యోగ సమాచారంపై ఫ్లెక్సీలు
- పీవో చర్యలతో సత్ఫలితాలు




**మహా, భద్రాచలం:** గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న గిరి బిడ్డల ఉన్నతికై భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్ ఐఏఎస్ తనదైన శైలిలో మాస్టర్ ప్లాన్ రూపొందించి అమలు చేస్తున్నారు. విద్యా ప్రమాణాలపై ఇప్పటికే పుస్తకాల రూపకల్పన, టీచర్లకు ప్రత్యేక శిక్షణ తరగతులు, మాతృభాషపై పట్టు కోసం రకరకాల సమాలోచనలు జరిపి సత్ఫలితాలను సాధించిన ఐటీడీఏ పీవో బి.రాహుల్ గిరిజన విద్యా సంస్థల్లో మరో నూతన ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేస్తున్న గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు ఉద్యోగ,ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవటంలో వైఫల్యం చెందుతున్నారని భావించిన పిఓ వారికి కెరీర్ గైడెన్స్ పై అవగాహన ఇచ్చే కార్యక్రమానికి పూనుకున్నారు. టెన్త్,ఇంటర్, డిగ్రీ తర్వాత ఏ ఏ కోర్సులు చదవవచ్చు, వాటి వల్ల ప్రయోజనం ఏమిటి, ఉద్యోగ, ఉపాధి సౌకర్యాలపై సమాచారం తో కూడిన ఫ్లెక్సీలను గిరిజన విద్యా సంస్థల్లో పెట్టి గిరి బిడ్డలకు కెరీర్ గైడెన్స్ పై పూర్తి సమాచారం అందించే ప్రయత్నానికి పిఓ నడుం బిగించారు. భద్రాచలం పట్టణంలోని ఏజీహెచ్ఎస్ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ఐటిడిఏ పిఓ బి.రాహుల్ ఐఏఎస్ లాంఛనంగా ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు తాము ప్రభుత్వ కొలువులు ఎలా సాధించామో ఈ సందర్భంగా వారి అనుభవాలను బాల బాలికలకు ప్రత్యక్షంగా వివరించారు. విద్యార్థినిలు భవిష్యత్తులో వారు ఏ ఉద్యోగంలో స్థిరపడాలని అనుకుంటున్నారో వారి మాటల్లో అధికారులకు తెలియజేశారు. కొందరు విద్యార్థులు కలెక్టర్ ఉద్యోగం చేస్తానని తెలుపగా ఐఏఎస్ ఐపీఎస్ ఉద్యోగం సాధించడానికి ఎటువంటి సాధన చేయాలో ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ విపులంగా విద్యార్థినులకు వివరించారు.

### గిరి బిడ్డలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి :

**ఐటీడీఏ పీవో రాహుల్**

గిరిజన విద్యా సంస్థల్లో విద్యనభ్యసిస్తున్న బాల బాలికలు తమ తమ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసి, తదుపరి కోర్సులు ఏమి చదివితే ఎటువంటి ప్రయోజనం ఉంటుందన్న ఆలోచనకు రావాలని, అందుకు తగ్గ ఎంపిక చేసుకొని విద్యలో రాణించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ పిలుపునిచ్చారు. కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతి గిరిజన పాఠశాల, కళాశాలలో విద్య,ఉద్యోగ సమాచారం కోసం ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో పూర్తి సమాచారం ఉంటుందని ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని దీన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకునేలా విద్యా సంస్థల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యా సంస్థల్లో పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లు, ప్రిన్సిపాల్ బాలబాలికల్లో అంతరంగతంగా దాగివున్న టాలెంట్ ను గుర్తించి వారిలో విద్యా ప్రమాణాలు మరింత పెంపొందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా తర్ఫీదు ఇవ్వాలని కోరారు. పరీక్షలలో ఉత్తీర్ణులు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, తదుపరి కోర్సులపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. ఇందులో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని వెల్లడించారు. తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకున్నా.. టీచర్లు బాల బాలికల విద్యా ప్రమాణాలను బట్టి సరైన అంచనా వేసి వారికి చక్కని సూచనలు చేయాలని కోరారు. టీచర్లు, లెక్చరర్లు సమయ పాలన పాటించాలని, స్టడీ అవర్స్ కచ్చితంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. వివిధ మండలాల్లో పనిచేస్తున్న తహసిల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లు గిరిజన విద్యా సంస్థలను సందర్శించి పిల్లలకు కెరీర్ గైడెన్స్ పై మరింత అవగాహన కల్పించే ప్రయత్నం చేయాలని సూచించారు. ఫిబ్రవరి 23న ప్రతిభ ప్రోత్సాహక పరీక్ష నిర్వహిస్తున్నట్లు పిఓ తెలిపారు. ప్రతి స్కూల్ నుంచి అయిదుగురు పిల్లలను ఎంపిక చేసి ఈ ప్రతిభ ప్రోత్సాహక పరీక్షకు పంపించాలని కోరారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో గిరిజన విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అంకిత భావంతో విధులు నిర్వహించాలని తద్వారా ఉత్తీర్ణత శాతం పెంచాలని పిఓ సూచించారు. ప్రతి మండలంలో తాసిల్దార్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు పాల్గొనేలా బాల బాలికలను సమీకరించి కెరీర్ గైడెన్స్ ను విజయవంతంగా నిర్వహించాలని పిఓ సూచించారు. వివిధ ఉద్యోగులచే వారు ఎలా ఉద్యోగం సంపాదించారు...? దానివల్ల కలిగిన ప్రయోజనం పిల్లలకు అర్థమయ్యేలా మోటివేషన్ క్లాసులు ఇవ్వాలని సూచించారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని లు మణెమ్మ, విజయలక్ష్మి, ఆర్ సి ఓ గురుకులం నాగార్జున రావు, ఏసీఎంవో రమణయ్య, ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్లు, ఏ టి డి వో లు వివిధ శాఖల నుండి వచ్చిన అధికారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహ సమస్యలు పరిష్కరించాలి... ఎంఎంఎస్

**మహా, భద్రాచలం :** భద్రాచలం పట్టణంలోని ఎస్సీ బాలికల వసతి గృహం ప్రహరీ గోడ కూలి నెలలు కడుస్తున్న ప్రభుత్వం ప్రహరీ గోడ నిర్మించకపోవడం షెడ్యూల్ కులాల విద్యార్థుల పట్ల ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో తేటతెల్లమవుతుందని మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు చిట్యాల రజిత మాదిగ లు ఆరోపించారు. హాస్టల్ వార్డెన్ కంటే తమ భర్తల పెత్తనం ఎక్కు



వైందని, ప్రభుత్వం భార్యలకు ఉద్యోగాలు ఇస్తే భర్తలు మెయింటెనెన్స్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎస్సీ గర్ల్స్ హాస్టల్ లో శుభ్రత లోపించిందని, మరుగుదొడ్లు సరిపడా లేకపోవడం వలన విద్యార్థినిలు ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్ గోడ కూలిపోవడం వల్ల ఎప్పుడు ఏం జరుగుతుందో అనే భయందోళనలో విద్యార్థినీలు ఉన్నారని అన్నారు. ఎస్సీ గర్ల్స్ హాస్టల్ పట్ల సోషల్ వెల్ఫేర్ అధికారుల పర్యవేక్షణ లోపించిందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి గర్ల్స్ హాస్టల్ ప్రహరీ గోడలు తక్షణమే నిర్మించి విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# గాంధీపథం పేరుతో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసాం!

■ త్వరలో భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తాం..అంతర్జాతీయ గాంధీపథం అధ్యక్షులు డా.భూసిరెడ్డి శంకర్ రెడ్డి



**మహా, భద్రాచలం :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సూచనతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి ఆనాటి కేంద్ర మంత్రి వీరప్ప మొయిలి,కేవీపీరామ చంద్రరావు,తక్కళ్ళపల్లి పురుషోత్తమ రావుల నేత్రుత్వంలో కార్యక్రమాల రూపకల్పన మేరకు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అనేక శిక్షణా తరగతులను నిర్వహించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గాంధీపథం పేరుతో 2007 నుండి 2015 వరకూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసామని గాంధీ పదం జాతీయ అధ్యక్షులు డాక్టర్ బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూడాలని గాంధీ పదం ఆకాంక్ష..కానీ రాష్ట్ర నాయకులుగా చలామణి అవుతున్న ఖమ్మం కాంగ్రెసు పార్టీ నాయకులు గాంధీ పదం ను ఉపయోగించుకోవడం లేదు కాబట్టి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించి నిస్వార్ధంగా సమాజసేవ చేద్దామని గాంధీపథం అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా గాంధీపథం అసెంబ్లీ నియోజకవర్గ నాయకులకు లేఖలు రాశారు. అవిభాజ్య ఖమ్మం జిల్లాలో 654 గ్రామపంచాయతీలలో గ్రామ కన్వీనర్ వార్డు కన్వీనర్లను మరియు వార్డుకు ఐదుగురు చొప్పున సభ్యులను, మండల కమిటీలను నియోజకవర్గ కమిటీలను జిల్లా కమిటీని నియమించి గాంధీపథం కమిటీలను జిల్లా స్థాయి నుండి గ్రామ వార్డు స్థాయి వరకు నిర్మించామని, ఆ కమిటీలతో 2009 నుండి 2023 వరకు జరిగిన ఎన్నికలలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడానికి మూలం "గాంధీపథం" కూడా ఒక ప్రధాన కారణమని, ఇదే విషయాన్ని 2009 సంవత్సరంలో మధిర నియోజకవర్గ నుంచి శాసన సభ్యునిగా గెలుపొందిన మల్లు భట్టి విక్రమార్క గాంధీ పదం కృషి వల్ల తాను గెలిచానని జిల్లా కాంగ్రెస్ సమావేశంలో బహిరంగంగా ప్రశంసించారని డా.భూసిరెడ్డి శంకర్ రెడ్డి గుర్తు చేశారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఉన్న గాంధీపథం చాంబర్ ను జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి రేణుక చౌదరి తొలగించడంతో గాంధీపథం కార్యక్రమానికి ఉద్యమానికి విఘాతం కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.2023 ఎన్నికలలో రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి మూల కారణం 25% ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాగ్ధాటి, పటిష్ట నాయకత్వమనీ, మరో 25% కార్యకర్తల కృషి మరెన్నో కారణాలనీ, 50% కెసిఆర్ అహంకారపూరిత పాలనే కారణమని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి పేర్కొన్నారు భవిష్యత్ కార్యాచరణ కోసం త్వరలో సమావేశం అవుదామని, సమావేశ తేదీని త్వరలో తెలియజేస్తానని బూసిరెడ్డి శంకర్ రెడ్డి గాంధీ పదం కార్యకర్తలకు తెలిపారు.




# ప్రజలతో మమేకం...

## సేవా కార్యక్రమాల్లో ముందుంటున్న సీఆర్పీఎఫ్



**చర్ల, మహా:** ఛత్తీస్‌గఢ్ సెక్టార్ సీఆర్పీఎఫ్ ఆపరేషనల్ రేంజ్ కొంటా మరియు 151 బెటాలియన్ సీఆర్పీఎఫ్ ఆధ్వర్యంలో కౌరగట్ట గ్రామంలో శుక్రవారం సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు.వంటగది పాత్రలు, పాఠశాలకు వెళ్లే పిల్లలకు స్టేషనరీ వస్తువులు, స్కూల్ బ్యాగులు, వాటర్ ట్యాంకులు, స్కూల్ యూనిఫాంలు,దుస్తులు, చీరలు, గంచాలు, చెప్పులు, వ్యవసాయ పనిముట్లు వంటి వివిధ ముఖ్యమైన వస్తువులను గ్రామస్తులకు పంపిణీ చేశారు. దీనితో పాటు, గ్రామస్తులకు సైనికులు భోజన ఏర్పాట్లు చేశారు.. కౌరగట్టలో 151 బెటాలియన్ సీఆర్పీఎఫ్ మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో గత ఏడాది డిసెంబర్ చివరలో స్థాపించడం జరిగిందని అతి తక్కువ రోజుల్లోనే ఈ గ్రామం మాత్రమే కాకుండా చుట్టుపక్కల ఉన్న అన్ని గ్రామాలు సీఆర్పీఎఫ్ కి చాలా మంచి మరియు సానుకూల స్పందనను ఇచ్చాయని మరియు వారి సామాజికఆర్థిక పరిస్థితిని మార్చడానికి సీఆర్పీ ఒక ముఖ్యమైన బాధ్యతగా పనిచేస్తుందన్నారు. పైన పేర్కొన్న దానికి కొనసాగింపుగా, స్థానిక గ్రామస్తులతో చర్చించిన తర్వాత వారి సమస్యలను నెరవేర్చడానికి మరో 20 రోజుల్లోపు 151 బెటాలియన్ సీఆర్పీఎఫ్ రెండవ కార్యక్రమం నిర్వహించామన్నారు.సీఆర్పీఎఫ్ 151 బెటాలియన్ కమాండెంట్ రాజీవ్ కుమార్, అధికారులు, జవాన్లు, సర్పంచ్ మరియు ఇతర గ్రామస్తులతో కలిసి, కౌరగట్ట గ్రామంలోని పురుషులు, మహిళలు మరియు పిల్లలకు పైన పేర్కొన్న వస్తువులను పంపిణీ చేశారు.

# వేసవి లో విద్యుత్ సమస్య రాకుండా

## చర్యలు విద్యుత్ సంస్థ ఏడీ కోక్యానాయక్



**నేలకొండపల్లి, మహా:** రానున్న వేసవి లో విద్యుత్ సమస్యలు రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నట్లు కూసుమంచి విద్యుత్ శాఖ ఏడీ కోక్యానాయక్ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో శుక్రవారం నూతనంగా 50 కెవీ.ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు....వేసవి లో లో ఓల్టేజ్ సమస్య తలెత్తకుండా అవసరాలను బట్టి ప్రత్యేకంగా ట్రాన్స్ఫార్మర్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ ను పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నిరంతరం మెరుగైన విద్యుత్ సేవలను అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. లో ఓల్టేజ్ ఉన్న ప్రాంతాలను గుర్తించి ట్రాన్స్ ఫార్మర్ లను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 'నేలకొండపల్లి ఏఈ కె.రామారావు, ఎల్ఎ. సత్యనారాయణరెడ్డి, సబ్. ఇంజనీర్ అబ్దుల్ ఖాదర్,రమేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సుష్మా స్వరాజ్ జీవితం

## నేటి తరం కు ఆదర్శం

**నేలకొండపల్లి, మహా:** పద్మ విభూషణ్, కేంద్ర మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ జీవితం నేటి తరం లకు ఆదర్శమని బీజెపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో సుష్మా స్వరాజ్ జయంతి ని నిర్వహించారు. ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు అమోదంలో కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ ఇస్తే సంబురం లేకుంటే... సమరమే అని సవాల్ విసిరిన విషయంను గుర్తు చేశారు. సూపర్ ఉమేన్ గా గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జాతీయ స్థాయిలో సహకరించారని అన్నారు. తెలంగాణ చిన్నమ్మ గా పిలిచే మంత్రి కేంద్రంలో అనేక మంత్రి పదవులు పొందారు.

# నిఘా నేత్రాల ఏర్పాటు కు ముందుకు వచ్చిన ప్రవీణ్



**నేలకొండపల్లి, మహా:** నేరాల నియంత్రణ కోసం సీసీ కెమేరాల ను ఏర్పాటు చేసేందుకు 'రాజేశ్వరపురం సోసైటీ మాజీ చైర్మన్ దండా ప్రవీణ్ ముందుకు వచ్చారు. మండలం లోని రాజేశ్వరపురం పంచాయతీలో సీసీ కెమేరాల ను ఏర్పాటు చేయాలని స్థానికులు, పోలీసులు కోరటంతో...అంగీకరించారు. ఈ మేరకు మాజీ సర్పంచ్ యర్రబోయిన నర్సయ్య ఆధ్వర్యంలో కెమేరాల ఏర్పాటు చేసే పాయింట్ల ను శుక్రవారం గుర్తించారు. గ్రామం మొత్తం 8 పాయింట్ల ను గుర్తించారు. 8 కేమెరాల ఏర్పాటు కు అవసరమైన ఖర్చు మొత్తం తాను భరిస్తానని ప్రవీన్ హమీ ఇచ్చారు. ఈ మేరకు పనులు ప్రారంభించారు. గ్రామ అవసరాల రీత్యా సీసీ లు ఏర్పాటు కు సహకరిస్తున్న ప్రవీణ్ ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చిట్యాల రమేష్, ఇస్లావత్ బాలాజీ, యం.సుధీర్, దూదిపాల సైదులు తదితరులు పాల్గొన్నారు.

ANN తెలుగు
మహా పత్రిక
Follow: @ANNTELUGU
15-02-2025 | శనివారం, హైదరాబాద్
WWW.EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం


### ఆర్థిక ఇబ్బందులతో... పొలంలోనే ఆత్మహత్యాయత్నం....!

## చికిత్స పొందుతూ రైతు మృతి



**నేలకొండపల్లి, మహా:** అందినకాడికల్లా అప్పులు తెచ్చి...వ్యవసాయం తో పాటు చెరువు లో చేపల పెంపకం సాగు కు వినియోగించాడు. ఇటు వ్యవసాయం.... చేపల పెంపకం కలిసిరాకపోవటంతో అప్పుల పాలైయ్యాడు... అప్పులు..ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక పురుగుల మందు తాగి..ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డాడు. చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. మృతుడు భార్య కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా (చిన్నతండా) కు చెందిన తేజావత్ రాము ( 47) అనేరైతు తనకున్న నాలుగున్నర ఎకరాల పొలం సాగు చేశాడు. అంతే కాకుండా ఓ చెరువు ను లీజ్ కు తీసుకుని చేపల పెంపకం కోసం అందినకాడికల్లా అప్పులు చేశాడు. ఇటు వ్యవసాయం..అటు చేపల పెంపకం లో కలిసి రాకపోవటంతో అప్పులు పాలైయ్యాడు. దాదాపు రూ.2.90 కోట్ల వరకు అప్పులు కాగా దాదాపు రూ.2 కోట్ల అప్పులు తీర్చాడు. ఇంకా రూ.90 లక్షల వరకు అప్పులు ఉన్నాయి. అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవటంతో ఈ నెల 7 వ తేదిన తన పొలంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్న కు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఖమ్మం లోని ఓ ప్రవేట్ హస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. మృతుడు కు భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మృతుడు భార్య శరణ ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహం కు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో పోస్టు మార్టమ్ ను నిర్వహించారు. మృతదేహం ను చేపల మత్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి ని తెలియజేశారు.

## ఆధునిక సమాజంలో జర్నలిస్టులది కీలకపాత్ర

- ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభం
- జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది
- రోజుకు రోజు పెరుగుతున్న పని భారం
- ఆధునిక సమాజానికి అనుగుణంగా మీడియాలో మార్పులు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుల డాక్టర్ కోటా రాంబాబు



**మధిర, మహా:** నేటి ఆధునిక సమాజంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు డాక్టర్ కోటా రాంబాబు పేర్కొన్నారు శుక్రవారం ప్రజా వేదిక న్యూస్ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను పత్రిక ఆర్సి ఇంచార్జ్ దోర్నాల సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్తంభమని ప్రతి ఒక్కరు జర్నలిస్టులను గౌరవించాలని అన్నారు కాంగ్రెస్ పార్టీ జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉంది అని అన్నారు అందులోనూ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీడియా రంగ ప్రతినిధిగా ఉండి రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పర్యవేక్షిస్తున్నారు అన్నారు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు అక్రిడేషన్ కార్డులు హెల్త్ ఇన్సూరెన్స్ వంటి పలు సమస్యల మీద జర్నలిస్టు సంఘాలతో పలు సమావేశాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారం పట్ల ఎప్పటికప్పుడు సిద్ధంగా ఉన్నారన్నారు ప్రపంచంలో నిత్యం ఏ మూలన ఏం జరిగినా కేవలం అది మీడియా ద్వారానే అందరికీ తెలుస్తుందని అప్పుడప్పుడు సోషల్ మీడియాలో లేనిది ఉన్నట్టుగా ప్రచారం జరిగిన దాని పూర్వపరాలను పర్యవేక్షించి నికార్సైన నిజాన్ని వెలికి తీయడంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని ఆయన అన్నారు మారుతున్న ఆధునిక సమాజానికి అనుగుణంగా జర్నలిజంలో అనేక నూతన మార్పులు చోటుచేసుకున్నాయని ఆయన అన్నారు కొన్ని సందర్భాలలో ఒత్తిళ్లను పనిభారాన్ని తట్టుకొని అన్ని రంగాల సమాచారాన్ని అందిస్తున్న జర్నలిస్టులకు సమచిత గౌరవాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ విలేఖరులు శ్రీధర్ అరుణ్ రమేష్ నవీన్ పవన్ కళ్యాణ్ కోటి రత్నబాబు గద్దల అనుష్ కుమార్ అంతోటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి

- ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి
- ఖమ్మం లో ఫిబ్రవరి 18 న మిర్చి రైతుల మహా ధర్నా జయప్రదం చేయాలి



**కామేపల్లి, మహా :** మిర్చి క్వింటా కు ఇరవై ఐదు వేల రూపాయలు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా సంస్థలు నా ఫెడ్, మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 18 ఖమ్మం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల మహా ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు , ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ కోరారు. శుక్రవారం కామేపల్లి మండలం లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం మహా ధర్నా జయప్రదం చేయాలని కోరుతూ లాల్యతండ, అడవి మద్దులపల్లి, హరిచంద్ర పురం, కామేపల్లి ,ఉటుకూర్ , పింజర మడుగు, తాళ్ళ గూడెంలో రైతులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు, కృష్ణ మాట్లాడుతూ గత రెండు సీజన్లో మిర్చి ధర పూర్తి స్థాయిలో పతనం కావడంతో రైతులకు గిట్టుబాటు కావడం లేదని అన్నారు ,గత సంవత్సరం సీజన్ ప్రారంభం లో ఇరవై ఐదు వేల రూపాయలు ధర ఉంటే నేడు 12 వేల రూపాయలు ధర కి పడిపోయింది అన్నారు. మరో వైపు వైరస్, తెగుళ్లు, నల్లి బారిన పడి దిగుబడి తగ్గింది అని అన్నారు, ఇప్పటికే ఖమ్మం జిల్లా లో నాలుగురు మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు అని అన్నారు మిర్చి రైతులను ఆదుకోవాలని అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మిర్చి క్వింటాళ్ల కు ఇరవై ఐదు వేల ధర నిర్ణయించి నా ఫెడ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి అని , ఖమ్మం జిల్లా లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండా సత్యనారాయణ రెడ్డి,వజ్జా రామారావు, సిపిఎం మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస రెడ్డి, రైతు సంఘం మండల కార్యదర్శి సకినాల శ్రీనివాసరావు,గుండా వెంకటరెడ్డి, అడపా రామ నాధం,లావూద్య రామ, మంగిలాల్,రవి, మేడా నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

## బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నిర్లక్ష్యం


- ఉపాధ్యాయుల నిర్లక్ష్యం కారణంగా ఓ విద్యార్థి చెయ్యి విరిగిన వైనం
- ఖమ్మం ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విద్యార్థి
- గాయాలైన విద్యార్థిని పట్టించుకోని ఉపాధ్యాయులు



**బోనకల్, మహా:** గ్రామానికి చెందిన మాలోతు గౌతం బోనకల్ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. శుక్రవారం రోజున రోజు మాదిరిగానే పాఠశాలకు గౌతమ్ వెళ్ళాడు కానీ అక్కడ మరి కొంతమంది విద్యార్థులతో కలిసి ఉండగా ఓ విద్యార్థి గౌతమ్ నీ నెట్టడంతో కిందపడ్డ గౌతమ్ ఎడమ చేయి విరిగింది. ఇది తెలుసుకుని ఉపాధ్యాయులు బోనకల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు కానీ అక్కడ వైద్యులు చేయి విరిగింది కాబట్టి ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. దీంతో నిరుపేద కుటుంబానికి చెందిన గౌతం తల్లిదండ్రులు ఏం చేయాలో తోచక ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లారు. కానీ ప్రభుత్వ ఉపాధ్యాయులు మాత్రం ఎవరు కూడా విద్యార్థి తో కలిసి ఖమ్మం ఆసుపత్రికి వెళ్లలేదు కనీసం ఫోన్ ద్వారా కూడా విద్యార్థి యోగ క్షేమాలు తెలుసుకోకపోవడం విడ్డూరం...విద్యార్థులకు తల్లి తండ్రి తర్వాత గురువులే ఆరాధ్య దైవం అని పెద్దలు చెబుతుంటారు... కానీ ప్రభుత్వ పాఠశాలలో ఒక నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థికి తీవ్ర గాయాలు అయితే ఆ ఉపాధ్యాయులు మాత్రం నామమాత్రంగా స్పందించి చేతులు దులుపుకోవడమే కాకుండా కనీసం ఫోన్ ద్వారా కూడా సమాచారం తెలుసుకోలేదు... గౌతమ్ కుటుంబ సభ్యుల్లో ఒకరు ఏం జరిగిందో తెలుసుకోవటానికి బోనకల్ ప్రభుత్వ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడికి ఫోన్ ద్వారా సమాచారం అడగగా ఆ ఉపాధ్యాయుడు సమాధానం ఇస్తూ పిల్లగాళ్లు వాళ్లలో వాళ్లు నేట్టుకొని కిందపడి చేతులు ఇరగ కొట్టుకుంటే మాకేంటి సంబంధం అని మేము ఏమి చేయాలని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు... ఆ విద్యార్థికి కేవలం చేయి విరిగింది కాబట్టి ప్రాణాలతో బయటపడ్డాడు.. అదే కిందపడే క్రమంలో ఆ విద్యార్థి ఏ రాయి మీద పడి తలకి దెబ్బ తగిలితే ఈ ప్రమాదం ప్రాణానికి హాని కలిగించే ది... ఇంత జరిగినా కూడా బోనకల్ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ప్రవర్తించిన తీరు గౌతం తల్లిదండ్రులను ఆవేదనకు గురిచేసింది. మరోవైపు ప్రస్తుతం ఖమ్మం ప్రవేట్ ఆసుపత్రి లో వైద్య చికిత్సకి డబ్బులు లేక ఆ తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు సమాచారం.. ఉపాధ్యాయులు ఇప్పటికైనా స్పందించి విద్యార్థి తల్లిదండ్రులతో మాట్లాడి గౌతమ్ వైద్య ఖర్చులకు ఉపాధ్యాయులకు చేతనైనంత సహాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## గొల్ల గట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా

# రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలి




**కామేపల్లి, మహా:** రాష్ట్రంలో మేడారం జాతర తర్వాత అతి పెద్ద జాతర సూర్యాపేట జిల్లా కేంద్రానికి ఐదు కిలోమీటర్ల దూరంలో గల దురాజ్ పల్లి గ్రామంలో జరుగు గొల్లగట్టు లిం గమంతుల జాతర ను ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించి రెండు రోజుల ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈరోజు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో జరిగిన మండల యాదవ సంఘం సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గొల్ల గట్టు లింగమంతుల జాతర అతి పురాతనమైనదని, దాదాపు 1,000 సంవత్సరాలకు పైగా జాతర నడుస్తున్నట్లు, నాటి కళ్యాణి చాళుక్యులు 11 వ శతాబ్దంలో గిరి దుర్గం పైన జాతర ప్రారంభించినట్లు శాసనాల ద్వారా తెలుస్తుందని, శివుడిని లింగమంతుల స్వామి గాను, చౌడమ్మ ను శక్తి రూపిణి గా భావించి ఉండ్ర కొండపై రెండు గుడులను కట్టి జంతుబలి తో నైవేద్యం చేస్తూ జాతర ప్రారంభించబడుతుంది. ఈ జాతర కార్యక్రమానికి యాదవులు కురుమలే కాకుండా నాలుగు ఐదు రాష్ట్రాల నుండి అనేక సంస్కృతుల సాంప్రదాయాలను అనుసరించి దాదాపు 70 లక్షల మంది కి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. అన్ని ఏర్పాట్లు మొదటి నుంచి భారీ ఎత్తున చేపట్టారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన ఈ జాతర రాష్ట్ర పండుగగా గుర్తింపు నోచుకోకపోవడం దురదృష్టకరమని, ఈ విషయమై ప్రతి అధికారిని ప్రజాప్రతినిధుల్ని కోరడం విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఈ పండుగను కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రకటించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎప్పుడూ లేదు ఈ విధంగా యాదవులు బ్రహ్మాండంగా జరిపేసదర్ పండుగను, ప్రభుత్వం అధికారికంగా జరిపించడం సంతోషదాయకమని, అదేవిధంగా గొల్లగట్టు లింగమంతుల జాతర మాఘమాసపు పౌర్ణమి నుండి ఐదు రోజులు పాటు జరుగుతుందని, రెండు రోజులు ప్రభుత్వ సెలవు దినాలుగా ప్రకటించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేకల మల్లికార్జునరావు జాల శ్రీను యాదవ్ జక్కుల బ్రహ్మయ్య సత్తి చిట్టిబాబు కేత బోయిన రాంబాబు మేకల అశోక్ , చిన్న పోయిన సత్యం చిన్నబోయిన కృష్ణ కానబోయిన బిక్షం, కానబోయిన వెంకట రాములు అల్లిక బక్కయ్య, సత్తి వీరబాబు మంద నాగేశ్వరరావు చింతల వెంకయ్య ఎర్రగడ్డ రామచంద్రయ్య మేకల మహేష్,లాల్ కృష్ణ మలాదివెంకన్న మల్లాది లింగన్న తదితరులు పాల్గొన్నారు

## పుల్వామా అమరులకు చిన్నారుల పుష్పాంజలి




**చర్ల, మహా:** స్థానిక గురుదేవ్ విద్యాలయములోని చిన్నారులు తమ పెద్ద మనసును చాటుకున్నారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామా దాడి లో అమరులైన భారత సైనికుల త్యాగాలను తలచుకుంటూ చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు మరియు పుష్పాంజలితో ఘన నివాళులు అర్పించారు.

## సంత్ సేవాలాల్ దేవాలయానికి భూమి వితరణ



**కామేపల్లి, మహా:** మండల కేంద్రంలో రామ కృష్ణాపురం గ్రామ పరిధిలో సంత్ సేవాలాల్ దేవాలయం నిర్మాణం కొరకు గ్రామస్తులు వీరబోయిన మాదారు దంపతులు భూమి శుక్రవారం ఉచితంగా పంపిణీ చేశారు స్థలాన్ని సేవాలాల్ మెరమ్మ తల్లి దేవాలయం నిర్మాణం జరుగుతున్నందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామ పెద్దలు అందరూ కలసి స్టల పరిశీలన చేసి అందరికీ అనుగుణంగా ఉండుట చేత కుల మత భేదం లేకుండా భూమి ఇవ్వడం గొప్ప విషయమని తెలిపారు అందులో భాగంగా స్థల దాతను సన్మానించారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు బాగం రంగారావు గారు అజ్మీరా రాందాస్ నాయక్ ఝర్పల రామారావు నాయక్ అజ్మీరా హరి నాయక్ భూక్యా శ్రీను నాయక్ భూక్యా సీతారాం నాయక్ అజ్మీరా లక్ష్మణ్ నాయక్ భాన్సి నాయక్ గుగులోత్ రాందాస్ నాయక్ అజ్మీరా చిన్న నాయక్ గిరిజన లంబాడి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వం లో

# రోడ్లకు మహర్దశ

- రోడ్డు లేక అవస్థలు పడ్డ గిరిజనులు
- సిసి రోడ్డుకు 14 లక్షలు మంజూరు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో నిధులు మంజూరు
- హర్షం వ్యక్తం చేసిన మంగాపురం తండా వాసులు



**నేలకొండపల్లి, మహా:** గత ప్రభుత్వంలో సిసి రోడ్డు లేక గిరిజనలు అవస్థలు పడ్డారు. చిన్నపాటి వర్షానికి మోకాళ్ళ లోతుల వరకు నీరు రావడంతో అక్కడి ప్రజలు బయటకు వెళ్లాలంటే ప్రాణాలు రక్షితులు పెట్టుకొని పోవాల్సిందే.. వీరాల్లోకి వెళితే నెలకొండపల్లి మండల పరిధిలోని మంగాపురం తండా గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో 14 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం కొరకు మంజూరు చేశారు. దాంతో సిసి రోడ్డు లేక అవస్థలు పడుతున్న తండవాసులకు అవసరత నిలబడ్డ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## నేషనల్ పార్క్

# ఎన్కౌంటర్ బూటకం

- పట్టుకుని కాల్చి చంపారు
- నరసంహారాన్ని ఖండించండి
- 18 న బంద్ కు సహకరించండి
- మావోయిస్టు సమత

**మహా, భద్రాచలం :** ఫిబ్రవరి 9వ తారీఖున బీజాపూర్ జిల్లాలో, నేషనల్ పార్క్ ఏరియాలోని టేకమెట్ట గ్రామ సమీప అడవిలో జరిగింది ఎన్కౌంటర్ కాదని, భద్రతా బలగాలు పట్టుకుని కాల్చి చంపారని మావోయిస్టు పార్టీ దక్షిణ సబ్ జోనల్ బ్యూరో సమత ఆరోపించారు. ఈ మేరకు ఒక లేఖ విడుదల చేశారు.మా పార్టీ కార్యకర్తలు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సమావేశమయ్యారని, ఈ విషయాన్ని ఇన్ఫార్మర్ల ద్వారా తెలుసుకున్న పోలీసు అధికారులు వేలాది పోలీసు బలగాలను మోహరించి చుట్టుముట్టారని,ఆకస్మాత్తుగా కామ్రేడ్ల మీద కాల్పులు ప్రారంభించడంతో ప్రతిగా ఆత్మరక్షణ కోసం మా కామ్రేడ్స్ కాల్పులు చేసారుని లేఖలో పేర్కొన్నారు.ఈ ప్రతిఘటనలో 12 మంది మా కామ్రేడ్స్ అమరులు కాగా,మిగిలిన వారిని పోలీసులు పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి హత్యలు చేసారని పేర్కొన్నారు . మొత్తం ఈ ఘటనలో 31 మంది కామ్రేడ్స్ అమరులయ్యారని వారి వివరాలు వెల్లడించారు 1. కల్మ ఉంగాల్(డీవీసీ సచివ్), 2. మంగూ హేమ్లు (పీపీసీఎం), 3. సుభాష్ (ఏసీఎం), 4. సోను (ఏసీఎం), 5. భజని (ఏసీఎం), 6. సోమే (ఏసీఎం), 7. దస్ర(ఏసీఎం), 8. మైని దీదీ (ఏసీఎం), 9. కేసాల్ (పీఎం), 10. రఘు (పీఎం), 11. మైని (పీఎం), 12. రోజా (పీఎం), 13. మైని (పీఎం), 14.మీన (పీఎం), 15. ఇడిమె (పీఎం), 16. మణిరాం (పీఎం), 17. సన్ను (పీఎం), 18. రాజు (పీఎం), 19. రమేష్ (పీఎం), 20. సుక్కతి(పీఎం), 21. రమేష్ (పీఎం), 22. రాజు (పీఎం), 23. దేశు (పీఎం), 24. శాంతి (పీఎం), 25. లక్ష్మి (పీఎం), 26. అడిమె (పీఎం), 27. నేరు(పీఎం), 28. శాంతి (పీఎం), 29. అమర్ మల్లీ (పీఎం), 30. సజంతి (పీఎం) 31. జ్యోతి అని తెలిపారు. అమరులైన వారి త్యాగాల స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగిస్తామని పేర్కొన్నారు.జనవరి 16న సింగవరం ప్రజలపై,ఫిబ్రవరి 1 న 8 మంది తోడ్కా గ్రామస్థులపై,ఫిబ్రవరి 9 న టేక మట్ట నరసంహారాన్ని నిరసిస్తూ, ఈ నెల 18 న బీజాపూర్,సుక్మా, దంతేవాడ జిల్లాల బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని ప్రజలు ప్రజాస్వామిక వాదులు బంద్ కు సహకరించాలని ఆ లేఖలో కోరారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**ఖమ్మం, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను విశ్వశాంతి దీక్షాపరులు పూజ్య గురూజీ బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి కలిసి మహాశివరాత్రి దివ్య మహోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు.మహాశివరాత్రి సందర్భంగా కూకట్ పల్లి కైత్లాపూర్ మైదానంలో సాయంత్రం జరిగే మహోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా కోరారు.ఈ మేరకు మహర్షి తన శిష్యుడు పవన్ శర్మతో పాటు శుక్రవారం సాయంత్రం ఎంపీ రవిచంద్రవిజయలక్ష్మీ దంపతులకు ఆహ్వానపత్రికను అందజేశారు.గంగా జలంతో పుణ్య దంపతులు రవిచంద్రవిజయలక్ష్మీలకు ఆశీర్వచనాలు పలికారు.